# పిర్జాదిగూడలో చాత్తాద శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర ఎన్నికలు

**- వేణుమాధవ్ ప్యానెల్ విజయం ఖాయం.**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి: ఫిబ్రవరి 22,**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో చాత్తాద శ్రీవైష్ణవ రాష్ట్ర సంఘం ఎన్నికలు ఆదివారం నాడు మేడిపల్లి మండలం పిర్జాదిగూడలో నూతన భవన స్థలంలో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 4,000 మందికి పైగా సంఘ సభ్యులు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 80 నుండి 90 ఏళ్ల వయసున్న వృద్ధులు సైతం ఎంతో చెమటోడ్చి ఓటు వేయడానికి రావడం విశేషం. ఈ సందర్భంగా వేణుమాధవ్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొని సంఘం పట్ల తమకున్న అంకితభావాన్ని చాటుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వేణుమాధవ్ ప్యానెల్ భారీ మెజారిటీతో విజయం సాధించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సభ్యులందరూ సంఘం అభివృద్ధిని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రత్యర్థి ప్యానెల్ సభ్యులు కనీసం ఓటు వేయడానికి కూడా ముందుకు రాలేదని, వారి అసమర్థత వల్లే సంఘానికి అదనపు ఎన్నికల ఖర్చులు వచ్చాయని విమర్శించారు. ఇలాంటి వారిని సభ్యులందరూ బహిష్కరించాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ఉగాది లేదా దసరా నాటికి సంఘం నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించుకుందామని సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రముఖులు, వెంకటేష్, వివిధ జిల్లాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.'

# రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ పోరాట సమితి ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు ఆంక్షలపై నిరసన ర్యాలీ





**- అకస్మాత్తుగా 2018లో వక్ఫ్ జాబితాలో చేర్చడం వల్ల వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.**

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి: ఫిబ్రవరి 22,**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వక్ఫ్ బోర్డు ఆంక్షల వల్ల నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం నాడు బోడుప్పల్ ఆర్ ఎన్ ఎస్ కాలనీ గణపతి మండపం నుండి బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన 'మహా ర్యాలీ' సాగింది. వేలాది మంది బాధితులు, గృహ యజమానులు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు తరలిరావడంతో బోడుప్పల్ నిరసన నినాదాలతో హోరెత్తాయి. దశాబ్దాలుగా ఎల్ఆర్ఎస్ ఆస్తి పన్నులు చెల్లిస్తున్న తమ భూములను అకస్మాత్తుగా 2018లో వక్ఫ్ జాబితాలో చేర్చడం వల్ల సుమారు వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మా ఆస్తులపై మాకు హక్కు లేకపోతే, మా పిల్లల భవిష్యత్తు ఏంటి? అని బాధితులు ప్రశ్నించారు. తక్షణమే నిషేధిత జాబితా నుండి నివాస ప్రాంతాలను తొలగించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కమిటీ హెచ్చరించింది. సామాన్య ప్రజల కష్టార్జితాన్ని వక్ఫ్ ఆస్తిగా ప్రకటించడం రాజ్యాంగ విరుద్ధమని వారు మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కమిటీని వేసి, నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ ప్రక్రియను త్వరలో ప్రారంభించాలని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ ధర్నాకు బిజెపి పార్టీ నాయకులు కాలనీవాసులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, కమిటీ సభ్యులు బుర్ర దత్తాత్రేయ శాస్త్రి, ప్రమోద్ కుమార్, మహేష్ దూబే, రవి, శ్రవణ్ ప్రకాష్, తుపత్ ఆనంద్, రాజి రెడ్డి, బాపి హల్దార్ , రఘు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.'

# నేడు సిరి స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ డయాబెటిక్ సెంటర్ నందు ఫ్రీగా లివర్ ఫైబ్రో స్కాన్ నిర్వహించారు



**(అక్షర వేదం ప్రతినిధి, కల్లుమండవ గోపాలపూర్, హనుమకొండ)**
నేడు సిరి స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ డయాబెటిస్ సెంటర్ కల్లుమండవ చౌరస్తా గోపాల్పూర్ నందు




ప్రముఖ వైద్యులు డాక్టర్ బింగి శ్రీనివాస్ సీనియర్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ ఆధ్వర్యంలో లివర్ ఫైబ్రో స్కాన్ 200 మందికి ఉచితంగా నిర్వహించడం జరిగింది. వైద్యులు బింగి శ్రీనివాస్ లివర్ సంబంధిత వ్యాధులు వాటి నివారణ నిమిత్తము ప్రజలకు వివరించడం జరిగింది. ముఖ్యంగా శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే కాలేయ ఆరోగ్యం చాలా ముఖ్యం. దానిని మంచి స్థితిలో ఉంచడానికి కొన్ని చిట్కాలు ఇక్కడ ఉన్నాయి అన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవాలి. పుష్కలంగా నీరు త్రాగాలి. ఆల్కహాల్ తీసుకోవడం పరిమితం చేయాలి.

- క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. నడక అలవర్చుకోవాలి.


మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ధ్యానం లేదా యోగా చేయాలి.

7-8 గంటలు నిద్ర పోవాలి.

పురుగుమందులు లేదా భారీ లోహాలు వంటి విష పదార్థాలకు గురికాకుండా ఉండాలన్నారు. శాఖాహార భోజనాన్ని ఎక్కువ స్వీకరించడం ద్వారా బాడీలో ఫ్యాట్స్ తగ్గించుకోవచ్చని పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ డాక్టర్ బి దుర్గాప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


# దోలారోహణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన

**- డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**



**అక్షర వేదం/ వనపర్తి:**
హైదరాబాద్ హస్తినాపురంలో అచ్చంపేట కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి మనవరాలు డోలారోహణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి, భాస్కర్ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# టివిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయానంద్..



**అక్షరవేదం/ గోదావరిఖని: ఫిబ్రవరి22**
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భూమిక పోషించి తెలంగాణ పునర్నిర్మాణాన్ని బలోపేతం చేసి, తెలంగాణ అస్తిత్వాన్ని అభివృద్ధిని ఆకాంక్షించే సంస్థగా ఏర్పడిన తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పారిశ్రామిక ప్రాంత తెలంగాణ ఉద్యమకారుడు సామాజిక రాజకీయవిశ్లేషకుడు సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మళ్ళా వజ్జుల విజయానంద్ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యాడు. ఆదివారం హైదరాబాదులో జరిగిన వికాస సమితి రాష్ట్ర కార్యవర్గంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంతకాలం వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేసిన విజయనంద్ ను రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. రెండున్నర దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం కోల్ బెల్టులో కీలకంగా పనిచేయడంతో పాటు తెలంగాణ భావవ్యక్తి సాంస్కృతిక కార్యక్రమాల్లో క్రియాశీలంగా పనిచేసిన విజయానంద్ వికాస సమితి ఏర్పడిన కాలం నుండి వ్యవస్థాపక సభ్యుడిగా కొనసాగుతూ వస్తున్నాడు. పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన విజయానంద్ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటింటా త్రైత సిద్ధాంత భవద్గీత ప్రచారం



**అక్షర వేదం/ వనపర్తి :**
ఆదివారం వనపర్తి పట్టణంలో ఇంటింటా భవద్గీత ప్రచారం చేశారు శ్రీ శ్రీ శ్రీ భగవాన్ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత భక్తులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలి అందులో ఉన్న నిజ భావాన్ని తెలుసుకోవాలని మరియు దేవుడు అంటే ఎవరు భగవంతుడు అంటే ఎవరు ఇద్దరు ఒకటేనా లేకుంటే వేరువేరా అని తెలియాలంటే త్రైత సిద్ధాంత భగవద్గీత ను చదివితే ప్రతి ఒక్కరికి అందులో ఉన్న రహస్యము తెలుస్తుంది అని భక్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు, .పద్మ,, సునీత, స్వరూప,సుదర్శన్ రెడ్డి, నాగరత్నం, అలివేల, శశికుమార్, స్నేహ, లలితమ్మ, ధనుష్, శ్యామ్, భాగ్యమ్మ పాల్గొన్నారు.

# మొగిలిపేట గ్రామం లో మార్కండేయ విగ్రహం శంకుస్థాపన



**అక్షర వేదం /మల్లాపూర్ :ఫిబ్రవరి 22:**
మండలం లో ని మొగిలిపేట గ్రామం లో పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ మార్కండేయ విగ్రహ శంకు స్థాపన కోటి లింగేశ్వరా స్వామి ఆలయం ప్రాంగణం లో ప్రతిష్టపన చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు

# డిజిటల్-సమాజం మరియు మానవీయ విలువలు: ఎ ఐ యుగంలో ఏకాత్మ మానవ దర్శనం పునఃకల్పన," అంతర్జాతీయ సదస్సులో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రతినిధుల భాగస్వామ్యం



(న్యూ ఢిల్లీ )అక్షర వేదం
న్యూ ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ 15 జనపథ్ రోడ్, విండ్సర్ ప్లేస్‌లో 22-23 ఫిబ్రవరి 2026 తేదీలలో నిర్వహిస్తున్న "అంతరాతీయ సదస్సు ఆ శైక్షిక్ ఫౌండేషన్" ఎ బి ఆర్ ఎస్ ఎం మరియు దీనదయాళ్ ఉపాధ్యాయ కాలేజ్ ఆధ్వర్యంలోని అంతర్జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.
ఈ సదస్సు ప్రధాన అంశం ఆధునిక డిజిటల్ సమాజంలో కృత్రిమ మేధస్సు (ఎ ఐ ) విస్తరిస్తున్న నేపథ్యంలో మానవీయ విలువలను ఎలా పరిరక్షించాలి, ఏకాత్మ మానవ దర్శనం సిద్ధాంతాన్ని ఎలా పునఃవ్యాఖ్యానించాలి అనే అంశాలపై లోతైన చర్చలు జరిగాయి.తపస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ, "ఎ ఐ యుగంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూనే మానవీయ విలువలను విద్యార్థుల్లో నాటడం అత్యవసరం" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య డిజిటల్ లిటరసీతో పాటు సాంస్కృతిక మూల్యాలను సమన్వయపరచాల్సిన అవసరాన్ని వివరించారు.సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యావేత్తలు, ఆలోచనకర్తలు, సాంకేతిక నిపుణులు మరియు సామాజిక శాస్త్రవేత్తలు పాల్గొని ఎ ఐ ప్రభావం, డిజిటల్ పరిణామాలు, నైతిక విలువలు, విద్యా రంగంలో సాంకేతికత వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో ఎ ఐ ఆధారిత మార్పులు, ఉపాధ్యాయుల పాత్ర, విద్యార్థుల మానసిక-నైతిక అభివృద్ధి వంటి అంశాలపై తెలంగాణ ప్రతినిధులు తమ ఆలోచనలు పంచుకున్నారు.ఈ సదస్సు ద్వారా ఉపాధ్యాయ సంఘం నాయకులు దేశవ్యాప్తంగా ఉన్న విద్యా, సామాజిక రంగ ప్రముఖులతో పరస్పర చర్చలు జరిపి, భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇలాంటి చర్చా వేదికలను ఏర్పాటు చేయాలని సంకల్పించారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఈ సదస్సులో పాల్గొనడం గర్వకారణమని, భవిష్యత్ తరాల నిర్మాణంలో మానవీయ విలువలు మరియు సాంకేతికత సమన్వయం అత్యంత ప్రాముఖ్యమని సంఘనాయకులు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వీరమల్ల వెంకట రమణ రావు, రాష్ట్ర మీడియా కన్వీనర్ చిట్టిమల్లి శివకుమార్ మరియు రాష్ట్ర మీడియా కో కన్వీనర్ కొమిరెల్లి భాస్కర్ రెడ్డి తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా

**ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జగదీష్ రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్**





చింతపల్లి, ఫిబ్రవరి 22 అక్షర వేదం
చింతపల్లి మండలంలోని పీకే మల్లెపల్లిలో ఉన్న సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ టిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా మత సామరస్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం రవీంద్ర కుమార్‌ను స్థానికులు సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం...





ఎటపాక : ఫిబ్రవరి 22 అక్షర వేదం
మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో ఎన్టీఆర్ సేవా సమితి కేర్ హాస్పిటల్ మలక్ పేట్ బ్రాంచ్ వైద్యుల ఆధ్వర్యంలో తపస్య విద్యా సంస్థల అధినేత ముప్పాళ్ళ శ్రీధర్ సహకారంతో ఏడు వందల యాభై మంది ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోక్వాల్ రంపచోడవరం ఓఎస్డి పంకజ్ కుమార్ మీనా ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. హైదరాబాదు నుండి వచ్చి ఏజెన్సీ ప్రాంతంలో మెగా వైద్య శిబిరం నిర్వహించడానికి ప్రధాన పాత్ర పోషించిన ఎన్టీఆర్ సేవాసమితి కన్వీనర్ నలజాల శంకర్రావు ని అధికారులు అభినందించడం జరిగింది. ఈ మెగా వైద్య శిబిరంలో ప్రజలకు ఉచితంగా కార్డియాలజీ న్యూరాలజీ ఆర్థోపెడిక్ గైనకాలజీ విభాగాలకు చెందిన డాక్టర్లు పాల్గొని ఉచితంగా ఈసీజీ 2ం ఎకో ముఖ్యంగా మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఐటీడీఏ పీవో ఓఎస్డి ఇటువంటి వైద్య శిబిరాలు ఏజెన్సీలో మరిన్ని నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు , తెలుగు యువత జిల్లా మాజీ కార్యదర్శి నల్లజాల శ్రీకాంత్ చౌదరి ఎటపాక మాజీ మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ బాబు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు తెలుగు యువత అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ నెల్లిపాక సర్పంచ్ కొర్సా భద్రమ్మ యూనిట్ ఇంచార్జ్ ఏలూరు వెంకన్న ఎన్టీఆర్ సేవాసమితి సభ్యులు బాచినేని అనిల్ రాము ముప్పాల చిన్న వెంకన్న రాము నరసింహారావు వెంకటేష్ గుడిమల్ల భద్ర రావు నూకల దివ్య తదితరులు పాల్గొన్నారు

# బీసీ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం





దేవరకొండ, ఫిబ్రవరి 22 అక్షర వేదం
దేవరకొండలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేష్, వైస్ చైర్మన్ తబుసం మరియు 20 మంది వార్డ్ కౌన్సిలర్లకు ఘన సన్మానం నిర్వహించారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శైలజ వెంకటేష్ మాట్లాడుతూ బీసీ సంఘ బలోపేతం, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. నజీర్ మాట్లాడుతూ హక్కుల సాధనలో ముందుంటానన్నారు. కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. వార్డుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మహమ్మద్ రహమతుల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 22 అక్షర వేదం
వరంగల్ నగరంలోని కాజీపేట విష్ణుపురి లో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, మహమ్మద్ రహమతుల్లా కార్యాలయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అన్ని డివిజన్లో ప్రజలకు వివరించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మహమ్మద్ రహమతుల్లా మాట్లాడుతూఇటీవల పార్టీ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి , ఎన్నికలలో అందరిని కలుపుకొని ముందుకు వెళ్లాలని ప్రజాక్షేత్రంలో ఉండాలని ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ అందర్నీ కలుపుకొని వాడవాడలా వీధి వీధిలో డివిజన్లో కార్యాలయాలను ఏర్పాటు చేసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు మేరకు ఈరోజు విష్ణుపురిలో తమ కార్యాలయాన్ని ప్రారంభించుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అందరితో పార్టీలో కలిసి పని చేస్తానని తద్వారా పార్టీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధిని వివరిస్తామని పేర్కొన్నారు .కాజీపేటలో గత 50 సంవత్సరాలుగా మా కుటుంబం రాజకీయ నేపథ్యం ఉన్నదని, అదే విధంగా సొంత వ్యాపారాలను చేస్తూ ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తూ ప్రజా శ్రేయస్సు కోసం ప్రజాక్షేత్రంలో ఉన్నామని రహమతుల్లా తెలిపారు విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ గా పని చేస్తూ ఐదు రాష్ట్రాలకు ఇన్చార్జిగా పని చేశానని గతంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో మొదటి నుంచి సత్సంబంధాలతో ప్రజా సమస్యలపై ఉద్యమించామని రహమతుల్లా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసి నన్ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి , వచ్చిన పెద్దలందరికీ రహమతుల్లా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్సీహాస్టల్ ను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్....



ఆమనగల్లు, ఫిబ్రవరి22 అక్షర వేదం
ఆమనగల్ మండలంలోని ఎస్సీ హాస్టల్ ను 9వ వార్డు కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్ తో కలిసి మునిసిపల్ చైర్మన్ పత్యా నాయక్ తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ తో మాట్లాడి మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జజ్జాల ఆనంద్, పూసలి సత్యం, శ్రీను నాయక్, రాజేందర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

